# 90 పేద గిరిజన కుటుంబాలకు ఉచిత నిత్యావసరాలు, షెల్టర్ కిట్ల పంపిణీ

## వర్షాకాలంలో గిరిజన కుటుంబాలకు అండగా ఎస్ & పి గ్లోబల్, స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్లు

## గంటలకుంట, భూటారం, చింతలమోరిలో సేవా కార్యక్రమం





**తెలుగు గళం ఏటూరునాగారం, సెప్టెంబర్ 19:**

గంటలకుంట, భూటారాము, చింతలమోరి గ్రామాల్లోని 90 పేద గిరిజన కుటుంబాలకు ఎస్ & పి గ్లోబల్ ఫౌండేషన్, స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా నిత్యావసర సరుకులు, షెల్టర్ కిట్లు, హైజీనిక్ కిట్లను పంపిణీ చేశారు. కుటుంబానికి 15 రోజులకు సరిపడ బియ్యం, పప్పులు, ఉప్పు, కారం, పసుపుతో పాటు రెండు టార్పాలిన్ పట్టాలు, తాడు, దోమతెర, సోలార్ లైట్లు, సబ్బులు, పేస్ట్, బ్రష్‌లను అందించారు. సంస్థ అధ్యక్షుడు కోడి సుధామనుడు మాట్లాడుతూ కోవిడ్ కాలం నుంచి ఏటా వేసవి, వర్షాకాలాల్లో పేద గిరిజన కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఆకలి తీర్చడంతో పాటు ఆరోగ్య పరిరక్షణ, వర్షాల నుంచి గుడిసెలకు రక్షణ కల్పించడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమ డైరెక్టర్ డా. టి. సిలాస్ పాల్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి దూర ప్రాంతాలకు వచ్చి గిరిజన కుటుంబాలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తోందన్నారు. గ్రామ సర్పంచ్‌లు సంస్థ సేవలను అభినందిస్తూ, ప్రజల కోసం బోరుబావులు, పక్కా ఇళ్లు, రహదారులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడి సుధామనుడు, డా. టి. సిలాస్ పాల్, ప్రవీణ్, కెవిన్, ప్రవీణ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడిని దర్శించుకున్న డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్"





**సత్తుపల్లి,ఆర్ సి,సెప్టెంబర్19(తెలుగుగళం) న్యూస్:** సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక చవితి నవరాత్రుల గణపతిని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు భోజనం వడ్డించారు.ఉత్సవ కమిటీ నిర్వాహకులు మట్టా కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో: సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,పట్టణ కాంగ్రెస్ నాయకులు,వార్డు కౌన్సిలర్ హకీం, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఏటూరునాగారం కాంగ్రెస్ నేతలు

## పార్టీ బలోపేతానికి అశోక్ కృషి అభినందనీయం: దేవులపల్లి విజయ్ కుమార్



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 19:**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎదిగిన పైడాకుల అశోక్ పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి సీతక్క నాయకత్వంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. పైడాకుల అశోక్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, బ్లాక్, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మల పేర్లతో మొక్కలు నాటిన భీమవరం విద్యార్థులు"

## నేటి మొక్కలే భవిష్యత్ తరాలకు ఫలాలు ఇస్తాయి: వంట్లా రమేష్(గ్రామ సర్పంచ్)

**సత్తుపల్లి/వేంసూరు,సెప్టెంబర్19(తెలుగు గళం) న్యూస్:**





సెప్టెంబర్ 17 నుండి జాతిపిత మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 02 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హి సేవ 2026 ను పురస్కరించుకొని శనివారం నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలోని భీమవరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

గ్రామంలో ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వంట్లా రమేష్ పాల్గొని మొదటి మొక్క నాటి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వంట్లా మాట్లాడుతూ నేడు మొక్కలు నాటితే నాటికి వృక్షాలుగా ఎదిగి భవిష్యతు తరం వారికి నీడ ను,ఫలలాను అందిస్తాయని పేర్కొన్నారు.అంతే కాకుండా పర్యావరణ సమతుల్యత,కాలుష్య నివారణకు పచ్చని చెట్లు దోహద పడతాయని అందరు విధిగా మొక్కలు నాటి వృక్షో రక్షతి రక్షతః అనే నానుడికి ఆయన ప్రాణం పోయాలన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లి పేరు చెప్పి మొక్కను నాటారు.ప్రభుత్వం ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం,మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అందరికీ ఏకరూప దుస్తులు,షూ,ఉపాధ్యాయులను అందిస్తుందని శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.సమష్టి కృషితోనే సమాజంలో స్పష్టమైన మార్పు సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో: గ్రామ పంచాయతీ కార్యదర్శి చీకటి చైతన్య, ప్రధానోపాధ్యాయురాలు జయప్రద,తోటి ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అబ్బదాసరి లక్ష్మి,ఉప సర్పంచ్ కొండపల్లి రాంబాబు,పంచాయతీ వర్కర్ నామా నాగేశ్వరరావు,పేరెంట్స్ పాల్గొన్నారు

# మల్లూరు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎస్పీ రోహిత్ రాజు

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందిన ఎస్పీ కుటుంబ సభ్యులు

**తెలుగు గళం మంగపేట, ములుగు, సెప్టెంబర్ 19:**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమచల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎస్పీ రోహిత్ రాజు, ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను ఎస్పీ కుటుంబ సభ్యులకు అందజేసి ఆశీర్వదించారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లూరు హేమచల క్షేత్రం యొక్క చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టత, ఆలయ ప్రాశస్త్యం గురించి అర్చకులు ఎస్పీకి వివరించారు. ప్రకృతి అందాల నడుమ కొలువై ఉన్న మల్లూరు క్షేత్రం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోందని, ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేకత గురించి ఆయన తెలుసుకున్నారు. కుటుంబ సమేతంగా మల్లూరు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూడాలని సంబంధిత



సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొద్దులుగూడెం లో పోషణా మాసోత్సవాలు"

## చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేసిన సర్పంచ్ దొడ్డా శోభనాచలం"





**సత్తుపల్లి/వేంసూరు,సెప్టెంబర్19(తెలుగు గళం) న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల మొద్దులుగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం బీరాపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఇజ్జిగాని గంగాజలం ఆధ్వర్యంలో పోషణా మాసోత్సవాలు కార్యక్రమం ఘనంగా జరిగింది.అంగన్వాడీ కేంద్రంలో లబ్ధి పొందే చిన్నారులకు సర్పంచ్ దొడ్డా శోభనాచలం చేతులమీదుగా అక్షరాభ్యాసాలు చేశారు. అనంతరం సూపర్ వైజర్ ఇజ్జిగాని గంగాజలం, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన హెచ్ వి ఫాతిమా లు చిన్నారుల తల్లులకు,గర్భిణీ స్త్రీలకు పోషక విలువలు గూర్చి,తక్కువ ఖర్చుతో ఇంటివద్దే సమకూర్చుకునే పోషకాహారాలు గూర్చి వివరించారు.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతం,పాలు,గుడ్లు, అరపూట భోజనంలో ఎన్నో పోషకాలు ఉంటాయని తెలిపారు.చిన్నారుల బరువులు తూకం ద్వారా ఎత్తులు స్కేల్ ద్వారా చూసి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో:అంగన్వాడీ టీచర్స్ శ్రీలక్ష్మి,జయమ్మ,ఆశా వర్కర్ లక్ష్మీకాంత తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనం సందర్భంగా మండాలపాడులో మహా అన్నదాన కార్యక్రమం

## - గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి - డాక్టర్ మట్టా దయానంద్





**సత్తుపల్లి/పెనుబల్లి,సెప్టెంబర్19(తెలుగు గళం) న్యూస్:**

నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలంలోని మండాలపాడు గ్రామ పంచాయతీలో గల పెద్దూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం గణేష్ నిమజ్జనం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణేశున్ని మట్టా ప్రార్థించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో: గ్రామ సర్పంచ్ గాయం రమేష్ గారు, దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ సాయి గణేష్ హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గంటలకుంట గొత్తికోయ కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

## గిరిజన కుటుంబాలకు స్మైలీ స్వచ్ఛంద సంస్థ చేయూత

## సేవా కార్యక్రమాలకు సర్పంచ్ శ్రీలత అభినందనలు



**తెలుగు గళం ఏటూరునాగారం, సెప్టెంబర్ 19:**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం గంటలకుంట గ్రామంలోని గొత్తికోయ కుటుంబాలకు స్మైలీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, పరిశుభ్రత కిట్లు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. లిప్రాజెక్ట్ సహారా (ఎస్అండ్‌పీ గ్లోబల్ కార్యక్రమం)లిలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కుటుంబాలకు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం మేజర్ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మాట్లాడుతూ గిరిజన కుటుంబాల సంక్షేమానికి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# గణనాథుడి సేవలో డాక్టర్ మట్టా దయానంద్

## • దుద్దుపూడిలో ప్రత్యేక పూజలు • మండాలపాడులో మహా అన్నదానం



**సత్తుపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 19 (తెలుగుగళం)**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, గణేశ్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేంసూరు మండలం దుద్దుపూడి గ్రామంలో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులచే వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం నారాయణ సేవ (మహా అన్నదాన) కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.అదేవిధంగా పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద గణేశ్ నిమజ్జనం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమాల్లో వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు కూకలకుంట పుల్లారావు, మండాలపాడు గ్రామ సర్పంచ్ గాయం రమేష్, దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు, శ్రీ సాయి గణేష్ హనుమాన్ యూత్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



